డా. దేవరాజు మహారాజు

# ఆవరణం

సాహితీ స్వర్ణోత్సవ సందర్భంగా ప్రముఖుల వ్యాసాలు



సంపాదకత్వం

డి. కృష్ణకుమారి

# AAWARANAM

*Essays by Prominent Poets & Writers*

| | |
|---|---|
| హరి ఆదిశేషువు | శశాంక |
| మధురాంతకం రాజారాం | ఎస్.వి. రామారావు |
| మిరియాల రామకృష్ణ | కె. శ్రీదేవి |
| భక్తవత్సల రావు | గబ్బిట దుర్గాప్రసాద్ |
| | |
| ఆవంత్స సోమసుందర్ | సుధామ |
| తంగిరాల సుబ్బారావు | కాకర్లమూడి విజయ్ |
| రామమోహన రాయ్ | పాలంకి సత్యనారాయణ |
| విరియాల లక్ష్మీపతి | అరుణ పప్పు |
| ముదిగొండ శివప్రసాద్ | లలితానంద ప్రసాద్ |
| | |
| దాశరథి రంగాచార్య | రాయదుర్గం విజయలక్ష్మి |
| చందు సుబ్బారావు | కె.యస్.రమణ |
| ముక్తేవి భారతి | ఎస్వీ |
| పోరంకి దక్షిణామూర్తి | సోమశేఖ |
| విహారి | వారప్రసాద్ |
| కె.పి. అశోక్ కుమార్ | వాధూలస |
| | |
| అమ్మంగి వేణుగోపాల్ | రాధేయ |
| కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి | బీరం సుందర రావు |
| సుమనశ్రీ | తంగిరాల చక్రవర్తి |
| మానేపల్లి | కె. సత్యప్రసాద్ |
| వావిలాల సుబ్బారావు | రాజశుక |
| గుమ్మా సాంబశివరావు | ఎస్. జగన్ రెడ్డి |
| ఎ. పరమాత్మ | కందాళై - చందన్ రావు |

డా.సి. నారాయణరెడ్డి, గరికిపాటి నరసింహారావు, పురాణం శ్రీనివాసశాస్త్రి, శివారెడ్డి, పి.ఎస్. ఆర్. అంజనేయశాస్త్రి, ఎస్.ఎస్.రాజు, కౌశిక, సుప్రసన్న, బి.వి. ప్రసాద్, త్రివేణి, కొలకలూరి స్వరూపరాణి, మల్లంపల్లి ధూర్జటి, తాళ్లపల్లి మురళీధర గౌడు ఇంకా మరికొంత మంది ప్రముఖుల వ్యాసాలు.


డా॥ దేవరాజుమహారాజు సాహితీ స్వర్ణోత్సవ సంచిక

A publication of ***Jeevana prachuranalu***

ISBN: 978-81-907406-8-5

LIMITED

, 63, 66, 71







ept Main

convenience

expenses upto

are Capital with


సాహితీ మిత్రులు
గబ్బిట దుర్గాప్రసాద్ గారికి,
మంచి వ్యాసం అందించినందుకు
కృతజ్ఞతలతో -

[illegible]

Aug, 2011.

# వైజ్ఞానిక కథకుడు దేవరాజు మహారాజు

- గబ్బిట దుర్గాప్రసాద్, అధ్యక్షులు, సరసభారతి



సమకాలిక తెలుగు సాహిత్యరంగంలో డా॥ దేవరాజు మహారాజుగారిది విశిష్టమైన స్థానం. జువాలజీ ప్రొఫెసర్ అయివుండి, తెలుగు సాహిత్యంలోని అన్ని ప్రక్రియలపై సాధికార రచనలు చేసి సవ్యసాచిగా నిలిచారు. 'అభినవ కొ.కు' అన్నమాట అక్షర సత్యం. బహుముఖీనమైన ఆయన ప్రతిభకు, పూనికకు, నిర్వహణకు, నేర్పుకు జోహార్లు! కవిగా, అనువాదకుడిగా, పాప్యులర్ సైన్స్ రచయితగా ఆయనకు ఎంత ప్రాచుర్యం లభించినా, కథకుడిగా ఆయన కృషి మరువలేనిది. విద్యార్థి దశలోనే 'పాలు ఎర్రబడ్డాయ్' వంటి ప్రసిద్ధ కథను అందించారు. 1973 ఆంధ్రజ్యోతి వారపత్రిక పోటీలో బహుమతి సాధించినప్పుడు అందరూ ఆశ్చర్యంలోంచి తేరుకోక ముందే 'కడుపుకోత' (1977) సంపుటి అందించారు. తెలంగాణ ప్రజల భాషలో వెలువడిన తొలి కథల సంపుటిగా దానికి గుర్తింపు వచ్చింది. ఇక దేవరాజు మహారాజు కథలు (1993) ఆయన పరిణతికి, ప్రయోగాత్మకతకు అద్దం పట్టాయి.

'అంతరం' నుంచి 'సోదా' దాకా తొమ్మిది కథలు నవరత్నాలే. దేవరాజు మహారాజుగారు ఓ కెమెరా తీసుకుని, సమాజాన్ని చిత్రిస్తూ, మనల్ని తన వెంట తిప్పుతున్న అనుభూతి కలుగుతుంది. నిసర్గ రమణీయం అంటే ఇదేనేమో! అధో జగత్సహోదర జీవిత నగ్నదర్శనం. ఒక సత్యజిత్ రే, ఒక గౌతమ్ ఘోష్ కనిపిస్తారు ఆ కథల్లో. ఎంత నేటివిటీని ప్రాజెక్ట్ చేశారు? ఎన్ని పలుకుబడులు? ఎన్ని ఆత్మీయతా దర్శనాలు? ఎంత వాస్తవ చిత్రణ? రచయితకు అనుభవమైనా ఉండాలి. అంతశ్చక్షువైనా

ఉండాలి. ఎక్కడా అనవసరమైన సంభాషణ లేదు. అతి లేదు. అత్యుక్తిలేదు. వాక్యాలు కరదీపికలుగా ఉన్నాయి.

'చదువుకన్నా బతుకు నేర్పే చదువు గొప్పది'

'వృద్ధాప్యం నివారణ కాని జబ్బు'

'చల్లని నీళ్లు చలి చురక లేస్తున్నాయి'

'బయట చల్లదనం కడుపులో మంటలు'

'మెరుపులో మెరుపయ్యాడు, వర్షంలో చినుకయ్యాడు'

ఎంత మమైక్య భావన? 'ప్రజా నాయకులకు కవిత్వం రాయడం మహా చెడ్డ ఇష్టం' - గొప్ప Satire ! ఉబ్బు లింగాల ప్రహసనం చెబుతూ 'భరత ఖండం బెలూన్‌లాగా సముద్రంలో తేలుతోంది' అనడం వాస్తవం! 'మీరే దేశానికి బరువైతే మీకేం బరువుర్రా?' ఎంత వ్యంగ్యం? ఎంత ఎకసెక్కెం? ఎంత చులకన భావం? 'కన్నవాళ్ళకే బరువైన వాడివి నీక్కూడా బరువు కావల్సి వచ్చిందా?' లాంటివి.

'బాధ్యత లేని సమాజం కని పారేసిన పసిగుడ్డులా ఉంది... మల్లేశ్ శవం' ఏం మాటలూ! ఏం భావాలూ! గుండె లోతుల్లోంచి చీల్చుకుని వచ్చాయని పిస్తుంది. కేవలం దేవరాజు మహారాజు లాంటి నిబద్ధతగల రచయితలు మాత్రమే ఇలాంటి వాక్యాలు రాయగలరు. 'సోదా' అనే కథ ప్రత్యేకమైంది. ఇది రావిశాస్త్రి కథల్ని మించి ఉందనిపిస్తుంది. "అధికారం, అవినీతి కురవబోతున్నట్లున్నాయి. అధికారం ఆజ్ఞలా ఉరుములు భయపెడుతున్నాయి" అన్న వాక్యాలు సందర్భశుద్ధికి తగినట్లుగా ఉన్నాయి. "తన ఉద్యోగం తనను అక్రమంగా సోదా చేసి, అంతరాత్మను దోపిడీ చేస్తున్నట్లుంది (పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్) మధ్సూధన్‌కు"- గొప్ప ముగింపు వాక్యం. ఇవన్నీ కథలు కావు, సామాన్యుని వ్యథలు. వెధవాయిల జల్సాతనం. మూగవేదన. మౌన రోదన. గుండె గొంతుకలో కొట్లాడే బాధ. ఆర్చేవారు, తీర్చేవారు లేని అంతులేని కథలు. అనాథల భావాల పాటల పల్లవి.

సంపుటిలోని రెండో భాగంలో ఉన్న ఎనిమిది డాక్యుమెంటరీ కథలు నిశిత పరిశీలనకు చిహ్నాలు. 'సమాజంలో బతుకులానే ఉంది బస్సు ప్రయాణం' 'పుస్తకాలంటే మానవ మస్తిష్కాలే' 'పుస్తకాలు మూసి ఉంటాయి. చరిత్ర తెరుచుకునే ఉంటుంది' జీవిత సత్యాలే అన్నీ. జెండావందనంలో రచయిత కఠోర సత్యదర్శనం చేయించారు. దేహపు సర్వ దుర్వాసనల్ని ఒక్క సెంటు చుక్కతో దాచేసినట్లు, దేశపు దుస్థితినంతా

ఒక తెల్ల గుడ్డ ముక్కతో దాచేయగల మన్నట్లు కొందరు- తెల్ల మనుషులు, బతుకుతున్న నిర్జీవులు- కఠోర సత్యం! తెలుపు బట్టల్లో కాదు, మనసులో ఉండాలని హెచ్చరిక. దేశంలో స్వాతంత్ర్యంలా జెండా తలక్రిందులుగా ఉంది. నేటి సామాజిక స్థితికి జెండా సజీవ తార్కాణం. స్వాతంత్ర్యానికి సంతాపం తెలుపుతున్నట్లు తలలు వంచుకుని నిలబడింది ప్రజ. తోరణాలు ఆకలితో మండిపోతున్న కోట్లాదిమంది జీర్ణాశయాలు వేలాడ దీసినట్లున్నాయ్ అనడం దేవరాజుకే చెల్లింది. ఆ వాక్యాలు ఆయన అంతరాత్మను, కోట్లాది దీనుల బాధనూ వ్యక్తీకరించాయి. ఎర్రకాగితాలు ఊగుతున్నాయి అనడంలో విప్లవ సూచన కనిపిస్తుంది. జాగ్రత్త సుమా అనే హెచ్చరిక గోచరిస్తుంది. 'పశువు మనిషికన్నా బలమైనదైనా... దాన్ని అదుపు చేయాల్సింది మనిషే'- భేషయిన మాట! ప్రకృతిని సంరక్షించుకోవాలన్నది అందరి బాధ్యత కావాలన్నది కూడా రచయిత కొన్ని కథల్లో స్పష్టం చేశారు. ఈ ఎనిమిది డాక్యుమెంటరీ స్టోరీస్ అష్టదళ పద్మాలే ననిపిస్తాయి.

ఇక చివరి భాగంలో ఉన్న పదమూడు 'మనిషి కతలు' మహీరాజుగారి వ్యంగ్య వైభవానికి పరాకాష్ఠ! మనిషి అనే వాడికి పేరు పెట్టకుండా, ఆ మనిషి నువ్వూ, నేను... అందరం ఎవరైనా కావొచ్చునన్న భావం కలిగించారు. మనిషి లోని వివిధ పార్శ్వాలను, వివిధ చేష్టల్ని, వెకిలి వేషాల్ని మనిషి కతలో సరదాగా ఆవిష్కరించారు. కథలన్నీ ఒకే వాక్యంతో ముగుస్తాయి.

"మనిషి జీవితంలో దేన్నో అన్వేషిస్తూ, దేనికోసమో బతుకుతూనే ఉన్నాడు" మకుటాయ మానమైన వాక్యం! గొప్ప వ్యంగ్యాన్ని, తాత్విక చింతనని కలబోసిన వాక్యం. 'హేట్సాఫ్ ప్రొఫెసర్‌గారూ' అనాలనిపిస్తుంది. ఎంత ప్రొఫీసియెన్సీ చూపారు ఈ కతల్లో. సభాకింకర, వాక్స్ఖలన ధురీణ, మందులాగ మంది అవసరం. తాగుడును, వాగుడును సమానార్థంలో గ్రహించాలన్న ఉవాచ. మనిషే సిలండరై గ్యాస్ వదలడం, జల్ జల్ ప్రక్రియ, హైకూ, డోకూ, వంటి కొత్త పదాలు, భావాలు అలవోకగా కదిలిపోతుంటాయి. తనదైన గొప్ప శైలిని రూపొందించుకున్న రచయిత డా॥ దేవరాజు మహారాజు. ఆయన ఎంతో నేర్చారు. బోధించారు. పరిశీలించారు. పరిశోధించారు. అన్నిటిని రంగరించి రచించారు. జాతికి అంకితం చేశారు. సైన్స్ నుండి సాహిత్యం దాకా వైవిధ్య భరితమైన కృషి చేస్తున్నవారు సమకాలిక సారస్వత రంగంలో మరొకరు లేరు. ఆయన స్థానం ఆయనదే!

సెప్టెంబర్ 2010